క్లుప్తంగా

అన్నదానం



దేవరుప్పుల : మండల కేంద్రానికి చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం జనగామ చంపక్‌హిల్స్ ఆస్పత్రి వద్ద అన్నదానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ జైన రమేష్ మాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకలు ఆడంబరాలకు బదులు పేదలకు అన్నదానం చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బూత్కూరి అశోక్ రెడ్డి, ట్రెజరర్ గోలి పెద్ద ఉప్పల్ రెడ్డి, పూర్వ అధ్యక్షుడు మర్రి పట్టాభి రాంరెడ్డి, గోలి చిన ఉప్పల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జోన్ చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

ప్రమోషన్లు ఇచ్చాకే బదిలీలు చేపట్టాలి



జఫర్‌గఢ్: ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చిన తర్వాతే బదిలీల ప్రక్రియను చేపట్టాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గుంటి కళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల జరుగుతున్న సంఘం రాష్ట్ర మహాసభల నేపథ్యంలో జిల్లా బాధ్యులు మండల పరిధి పాఠశాలల్లో బుధవారం పర్యటించారు. ఉప్పుగల్లు హైస్కూల్‌లో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు షరీఫ్, కార్యదర్శి దూడయ్య, సురేష్, వేణుగోపాల్, వెంకటపతి పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలపై ప్రచారం

చిల్పూరు: పేదలకు అభయ హస్తం అందించేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని పార్టీ ఎన్నికల ప్రచార ఇన్‌చార్జ్ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యశ్వంత్‌రెడ్డి, లక్ష్మయ్య, సురేష్, కిషన్‌రెడ్డి, దేవి తిరుపతిరెడ్డి, గట్టేష్, బాలరాజు, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు హుండీ లెక్కింపు

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్‌లోని శ్రీ సిద్దేశ్వరాలయ హుండీ రేపు (శుక్రవారం) లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చిందం వంశీ తెలిపారు. బుధవారం ఆలయ ఆవరణలో ఆయన మాట్లాడుతూ సిద్దేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి పలువురు దాతలు సహకరించాలని కోరారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే హుండీ లెక్కింపునకు అధికారులు, నాయకులు సకాలంలో హాజరు కావాలని సూచించారు. ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, సిబ్బంది చల్ల రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, గంగం భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ



బచ్చన్నపేట: రామచంద్రాపూర్ ప్రాథమిక పాఠశాలలో దానయ్య పుట్టిన రోజును పురస్కరించుకొని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. బుధవారం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి బర్త్‌డే వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్యాంమోహన్, సర్పంచ్ లక్ష్మీకనుకయ్య, ఉపాధ్యాయుడు ఐలయ్య, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కడియంను కలిసిన పద్మశాలి సంఘం నాయకులు

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన జాతీయ చేనేత ఐక్య వేదిక నియోజకవర్గం అధ్యక్షుడు గజ్జెల దామోదర్, మండల అధ్యక్షుడు రఘునాథ్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పద్మశాలీ సంఘానికి భవనం మంజూరు చేయాలని కడియంను కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

సీఐని కలిసిన వాహనాల ఓనర్లు, డ్రైవర్లు



స్టేషన్‌ఘన్‌పూర్: ఇటీవల ఘన్‌పూర్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సట్ల రాజును ఘన్‌పూర్ మండల క్రూయిజర్, తూఫాన్ వాహనాల ఓనర్లు, డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. సంఘం మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్‌గౌడ్, సీహెచ్.సమ్మయ్య, ఊరడి శ్రీనివాస్, గట్టు చిరంజీవి, గట్టు వినయ్, హరీష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ సేవలు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్

జనగామ: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ జంక్షన్‌లో బుధవారం డీసీపీ పి.సీతారాంతో కలిసి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ట్రాఫిక్ సిగ్నల్ సేవలను ప్రారంభించారు. సిగ్నల్ వ్యవస్థ పనిచేయకపోవడంతో కాలిబాటన వెళ్లే ప్రజలు, వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులపై 'సాక్షి'లో ప్రచురితమైన వరుస కథనాలతో పోలీసు శాఖ స్పందించింది. ఎట్టకేలకు సిగ్నల్ సేవలను ప్రారంభించడంతో జంక్షన్‌లో ట్రాఫిక్ కష్టాలు తొలగనున్నాయి.

రూ.18 లక్షలతో ఏర్పాటు..

జనగామ జిల్లాగా ఏర్పడిన తర్వాత గతంకంటే ట్రాఫిక్ పదిరెట్లు పెరిగింది. వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారికి అనుసంధానంగా బైపాస్ నిర్మాణం చేపట్టినప్పటికీ జనగామతో పాటు సమీప జిల్లాల నుంచి వివిధ పనులపై ఇక్కడికి వచ్చే ప్రజలతో ట్రాఫిక్ ఊహించని విధంగా పెరిగింది. దీంతో పోలీసు శాఖ ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయగా సుందరీకరణ పనులతో తొలగించారు. రెండేళ్ల తర్వాత మున్సిపల్ నిధులు రూ.10 లక్షలు, కలెక్టర్ ఫండ్ నుంచి రూ.8 లక్షలతో నాలుగు వైపులా సిగ్నల్స్, నాలుగు సీసీ కెమెరాలు, బ్లింకర్లు తదితరాలను ఏర్పాటు చేశారు. ఐదు నెలల క్రితమే సిగ్నల్ వ్యవస్థ పనులు పూర్తి చేసినా సేవలు అందుబాటులోకి తేవడంలో జాప్యం జరిగింది. ప్రజలు పడుతున్న కష్టాలను 'సాక్షి' వార్తల రూపంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లింది. ఎట్టకేలకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి సిగ్నల్ సేవలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్ నిబంధనలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్, ఎస్‌ఐలు సృజన్, అరుణ్, తిరుపతి, శ్వేత, ఏఎంసీ చైర్మన బాల్దె సిద్దిలింగం, నాయకులు, ప్రజాప్రతినిధులు పసుల ఏబేలు, మసిఉర్ రెహమాన్, మల్లిగారి రాజు, ఎండి సమ్మద్, పాండు, తిప్పారపు ఆనంద్, ఉడుగుల నర్సింహులు, గుర్రం నాగరాజు, ఆలేటి రాజు ఉన్నారు.



సిగ్నల్ సేవలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి





ట్రాఫిక్ సిగ్నల్ సేవలు అందుబాటులోకి రాకముందు వాహనదారులు, ప్రజలు పడుతున్న కష్టాలపై సాక్షిలో ప్రచురితమైన కథనాలు

గీతకార్మికులకు బైక్‌లు ఇవ్వాలి



మాట్లాడుతున్న వెంకటమల్లయ్యగౌడ్

రఘునాథపల్లి: ప్రభుత్వం ప్రకటించిన విధంగా కల్లు గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు, బైక్‌లు ఇవ్వాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్యగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సంఘం మండల కార్యదర్శి కుర్ర రాజుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గౌడ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం మండల గౌరవ అధ్యక్షుడు బాల్నె రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్, కన్న రాజు, మల్కపురం శ్రీకాంత్, బాల్నె శ్రీనివాస్, పగిడిపల్లి రాజు, తాళ్లపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ స్కీంలపై కళాజాతా

స్టేషన్‌ఘన్‌పూర్: ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు ఘన్‌పూర్ బ్రాంచి ఆధ్వర్యంలో మండలంలోని ఇప్పగూడెంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, బ్యాంకు స్కీంలపై కళాజాతా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి జీవన జ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా, అటల్‌పింఛన్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, గోల్డ్‌లోన్స్, రైతులకు క్రాప్‌లోన్స్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఘన్‌పూర్ ఏపీజీవీబీ మేనేజర్ సురేష్‌కుమార్, శ్రీనివాసస్వామి, శ్యామ్, శివశంకర్, రఘురామ్ పాల్గొన్నారు.

గెలిపిస్తే.. ఆర్నెళ్లలో అభివృద్ధి చూపిస్తా..



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

లింగాలఘణపురం: నన్ను నమ్మి గెలిపించండి.. ఆరు నెలల్లో అభివృద్ధి చూపిస్తానని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండల పరిధి చీటూరు, కిష్టగూడెం, కుందారం, లింగాలఘణపురం, బండ్లగూడెం, నాగారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశాల్లో మాట్లాడారు. గతంలో ఎందరో వచ్చిపోయారు.. నన్ను నమ్మండి.. మీ సమస్యలు తీరుస్తానని అన్నారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ కాల్వలతో చెరువులన్నీ నింపుతా, గృహలక్ష్మి పథకంలో ఇళ్లు మంజూరు చేయిస్తా, సీఎం కేసీఆర్‌తో మాట్లాడి నియోజకవర్గంలోనే అత్యధికంగా కుందారం గ్రామానికి అదనంగా మూడు వేల ఇళ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నదని, ఆ పార్టీ గ్యారంటీ స్కీంలను నమ్మి ఓట్లు వేసి మోసపోవద్దని కోరారు. సమావేశాల్లో ఎంపీపీ జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, సర్పంచ్ విజయకుమార్, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీశైలం, ఉపేందర్, నాయకులు శ్రీనివాసు, భాస్కర్‌రెడ్డి, నాగేందర్, రంజిత్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీటూరులో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.

'బాలయేసు' ప్రతిభాసేవా కార్యక్రమాలు



రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో బాలికలు, ఎన్‌సీసీ విద్యార్థులు ప్రతిభాసేవా కార్యక్రమాలు చేపట్టారు. బుధవారం పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఆధ్వర్యంలో జీ–20 సమ్మిట్, మోదీ పాలనలో జరిగిన అభివృద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఎన్‌సీసీ కేడెట్లు మండలంలోని ధర్మగడ్డతండా నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గంగాపురం మధ్య రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఇంచార్జి కృష్ణ, ఉపాధ్యాయులు మధుమోహన్, ఖాజా, మహేష్, రమాదేవి, సరిత, మాధవి, అనిత, సామ్యూల్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చిల్పూరు: చెక్కు అందజేస్తున్న రాకేశ్‌రెడ్డి



నర్మెట: ఎల్‌ఓసీ అందజేస్తున్న కిరణ్‌కుమార్

చిల్పూరు: మల్కాపూర్, చిల్పూరు గ్రామాల్లో బుధవారం పల్లా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి రూ. 5 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన దేవరాజుల సారమ్మ కుటుంబానికి రూ. 2 లక్షలు, అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిల్పూరుకు చెందిన మాచర్ల సత్యనారాయణకు రూ. 2.50 లక్షలు, ఇజ్జపురి శ్రీనివాస్‌కు మంజూరైన రూ. 55 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాదవరెడ్డి, అశోక్, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నర్మెట: మండలంలోని వెల్దండకు చెందిన పుట్ట అంజయ్య కాలి గాయం ఇన్ఫెక్షన్‌తో హైద్రాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, కుటుంబ సభ్యులద్వారా విషయం తెలుసుకుని స్పందించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ రూ. 1.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్‌ఓసీని బుధవారం బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశాడు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, మంజూరి కృషిచేసిన కిరణ్ కుమార్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన పలు సంఘాల నాయకులు

కొడకండ్ల: పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ నిత్యం ప్రజలతో మమేకమవుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పాలకుర్తిలో తిరుగులేదని డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏడునూతులకు చెందిన యాదవ, రజక సంఘాలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ నుంచి కేవీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఏడునూతుల, రంగాపురంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామోజీ, మార్కెట్ చైర్మన్ పేరం రాము, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, మండల ఇన్‌చార్జ్ భానుకిరణ్, వైస్ ఎంపీపీ వీరసోములు, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ఉమేందర్‌రెడ్డి, బ్రహ్మచారి పాల్గొన్నారు.

హక్కులను కాలరాస్తున్న పాలకవర్గాలు



జఫర్‌గఢ్: వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దేవరుప్పుల: కార్మికుల హక్కులను పాలకవర్గాలు కాలరాస్తున్నాయని సీపీఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య ఆరోపించారు. బుధవారం కడవెండిలో దొడ్డి కొమురయ్య స్మారక విగ్రహం వద్ద ఈ నెల 8వ తేదీన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జనగామలో తలపెట్టిన భారీ బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రచార జాతాను ప్రారంభించారు. సీపీఐ, ట్రేడ్ యూనియన్ మండల నాయకులు బెజగం ఎల్లయ్య ,పైండ్ల సుధాకర్, ఎండీ యాకుబ్ భాష, ఎడ్ల సోమనారాయణ, నరసింహ, కృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్: ఈ నెల 8న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు జువారి రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో కార్మికులతో కలసి బుధవారం బహిరంగసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు మండల గట్టుమల్లు, ఎండీ యాకుబ్‌పాషా, రడపాక సత్తయ్య, జాఫర్, యాకయ్య, బాలాజీ, ప్రభాకర్, ఎర్ర సతీష్, మధు, మధులాల్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్లు ఐక్యత చాటాలి



బచ్చన్నపేట: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీఐ నాగబాబు తదితరులు

రఘునాథపల్లి: తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్లు ఐక్యత చాటాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంఘం నిర్వహించనున్న ఫొటో ఎక్స్‌పో పోస్టర్లు ఆయన బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొన్నె సతీష్, మండల అధ్యక్షుడు ముప్పిడి సాంబ, జిల్లా ఆర్గనైజర్ రాసమల్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి గంద్ర నవీన్, కోశాధికారి గండె ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫొటో ఎక్స్‌పో వాల్‌పోస్టర్లను నర్మెట సీఐ నాగబాబు, ఎస్సై కంకల సతీష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సూత్రమే రమేష్ మాట్లాడారు. కార్యదర్శి నీల కుమారస్వామి, ఆర్గనైజర్ మచ్చ సతీష్‌కుమార్, సభ్యులు శాంతయ్య, సదానందం, ప్రసాద్, దశరథ, సిద్దేశ్వర్, చందు, రాజు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ రాజమౌళి

చిల్పూరు: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బాణాల రాజమౌళి అన్నారు. మండలంలోని దేశాయితండాలో పీహెచ్‌సీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సర్పంచ్ భూక్య సోనియా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ శిబిరంలో 93 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామన్నారు. ఉప సర్పంచ్ భూక్య శ్రీను, ఎంపీటీసీ యాదగిరి, హెచ్ఈఓ బుచ్చిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ పల్లవి, పంచాయతీ కార్యదర్శి రాజు, సిబ్బంది సుమలత, నీల, లక్ష్మి, కలమ్మ పాల్గొన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు



రఘునాథపల్లి: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం సబ్సిడీపై ట్రాక్టర్లు, జేసీబీలు, వ్యవసాయ పనిముట్లు అందజేస్తుందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అశ్వరావుపల్లి శివారు వీరారెడ్డితండాలో ములుగు జిల్లాలో రూ.900 కోట్లతో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించడంపై పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్, అధికార ప్రతినిధి మంద వెంకటేశంయాదవ్, సీనియర్ నాయకులు తదతరులు పాల్గొన్నారు.

రాజీనామా



భుజేందర్

పాలకుర్తి టౌన్: సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు మన్యపు భుజేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన వ్యక్తిగతకారణాలతో, అనారోగ్య రిత్యా రాజీనామా చేసినట్లు తెలిపారు. తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజాకు పంపినట్లు అయన చెప్పారు. సాహిత్య కళా రంగంలో కొనసాగుతానని, తనకు లిబరేషన్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం



కొడకండ్ల: ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు



చిల్పూరు: ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

కొడకండ్ల: అందరితో కలిసిమెలసి ఉండే మిత్రుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తమనెంతో కలచివేసిందని ఖానాపురం మండలం బుధరావుపేట ఉన్నత పాఠశాలకు చెందిన 1991–92 పదో తరగతి మిత్ర బృందం ఆవేదన వ్యక్తం చేశారు. తమతో చదువుకొని కొడకండ్ల మండలం గిర్నితండాలో చికెన్ సెంటర్ నడుపుకొంటూ జీవనం సాగిస్తున్న షేక్ సయ్యద్ అలీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మిత్రుడి కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించి రూ.లక్ష ఆర్థిక సాయం బుధవారం అలీ కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నద్దునూరి కోటి, తాళ్ల భిక్షపతి, బండి వెంకన్న, సాంబయ్య, ఊడుగుల ఐలయ్య, మక్క వీరభద్రం, రజిత పాల్గొన్నారు.

పల్లగుట్టలో..

చిల్పూరు: పల్లగుట్టకు చెందిన ఉప్పునూతల వెంకటయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు రూ. 10వేల ఆర్థికసాయాన్ని దహన సంస్కారాల కోసం పంపించగా బీఆర్ఎస్ నాయకులు మృతుడి భార్య గట్టమ్మకు అందజేశారు. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, సంపత్‌రాజు, సంపత్, శ్రీనివాస్ ఉన్నారు.

నీర్మాలలో..

దేవరుప్పుల : మండలంలోని నీర్మాలలో సొప్పరి ఐలయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి బుధవారం పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. సత్తిరెడ్డి, కావటి మల్లేష్, నర్సింహాచారి, నరేందర్ ఉన్నారు.

నివాళి

మండలంలోని కామారెడ్డి గూడెంలో మరాటీ సోమయ్య మృతి చెందాడు. కాగా ఆయన మృతదేహంపై తీగల దయాకర్ పూలమాల వేసి బుధవారం నివాళులర్పించారు. రవి, హన్మంతు, గిరియాదవ్, మహేష్, చింత సోమయ్య ఉన్నారు.

చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు గాదె వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి బీఎస్ఆర్‌కేఎస్ ఘన్‌పూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రూ.4వేల ఆర్థికసాయం, 50 కిలోల బియ్యం బుధవారం అందజేశారు. ముందుగా వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఎస్ఆర్‌కేఎస్ రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు, జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల అనీల్‌కుమార్, శ్రీనివాస్, చింత వెంకటయ్య, వీరయ్య, వెంకటస్వామి, బాబు, లింగయ్య తదితరులు ఉన్నారు.

పరామర్శ

నర్మెట్ట: మచ్చుపహాడ్‌కు చెందిన పుప్పాల ఈశ్వరమ్మ (60) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. కాగా, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పెద్ది రాజిరెడ్డి బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

పలువురికి గాయాలు

జఫర్‌గఢ్: ఆటో అదుపు తప్పి పలువురు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని రేగడితండా శివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి జఫర్‌గఢ్‌కు ప్రయాణికులతో వస్తున్న ఆటో రేగడితండా సమీపాన ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి మిషన్ భగీరథ పైపులైన్ దిమ్మెకు తగలడంతో అందులో ప్రయాణిస్తున్న జఫర్‌గఢ్‌కు చెందిన సింగారపు సత్తమ్మ, కందిక సరోజన తీవ్రంగా గాయపడగా సింగారపు సత్తయ్య, ఎండీ హైకాం మోహిద్దీన్, కందిక రవిలకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా, తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో హనుమకొండకు తరలించారు. కాగా, స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

నూతన ఓటరు జాబితా ప్రదర్శన



బచ్చన్నపేట: గ్రామాల్లో నూతన ఓటరు జాబితాలను బీఎల్‌ఓలు తహసీల్దార్ విశాలాక్షి ఆదేశాల మేరకు ప్రదర్శించారు. బుధవారం నూతన ఓటరు జాబితాలో తప్పు, ఒప్పులను కూడా సవరించి తుది జాబితాను పంచాయతీ కార్యాలయాల్లో అతికించారు. రానున్న ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని తహసీల్దార్ తెలిపారు. నూతన ఓటర్లకు త్వరలోనే ఓటరు గుర్తింపు కార్డులు పోస్టాఫీస్ ద్వారా ఇంటికి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.